TELTEL/2023/90455

TV4 తెలుగు

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

మన
# ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక: 98 శుక్రవారం జనవరి31 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## గాంధీకి ఘన నివాళులు కాంగ్రెస్ నాయకులు

**-జవహర్ నగర్ లో మహాత్మా గాంధీ వర్ధంతి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు**
**-కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్**



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: సత్యం, అహింస మార్గాలే ఆయుధంగా దేశానికి స్వాతంత్రం సాధించిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు.నేడు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నోబుల్ స్కూల్ దగ్గర ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ. అహింసా వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్నైనా చేదించవచ్చని నిరూపించి వలసవాదుల చెరనుండి అఖండ భారత వనికి విముక్తి కలిగించి ప్రపంచానికి నూతన పోరాట వరవడిని నేర్పిన మహోన్నత వ్యక్తి మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని వారి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కల్లేపల్లి సదానంద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తకొండ వేణు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దోయ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మాట్ల శ్రీనివాస్, కార్యదర్శులు, రాజు యాదవ్, కసర వేణి యాదగిరి, శ్రీనివాస్, నాయకులు నాయకం భాస్కర్, వీర్ల బుజ్జి, నాగేష్ రజక, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాసభను జయప్రదం చేయండి




**-సింగరేణి కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అందించాలి**
**-నేడు ఇల్లందులో జరుగు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి**

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి:సింగరేణిలపనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు అందించాలని, నేడు ఇల్లందులో జరగనున్న తెలంగాణ ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండో మహాసభలకు కార్మికులు అధిక సంఖ్య లో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి సి వై పుల్లయ్య, రాష్ట్ర నాయకులు అమర్లపూడి శరత్ పిలుపు నిచ్చారు.

ఈ సందర్భంగా సింగరేణి రేజర్ల ఓసి లో జరిగిన జనరల్ బాడీలో వారు మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం వారి సౌకర్యాల కోసం గత 25 సంవత్సరాలు అనేక పోరాటాలు అనేక సమ్మెలో నిర్వహించడం జరిగిందని సింగరేణి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు కూడా సింగరేణిలో భాగమైన అనే స్థాయికి చేరుకున్నామని అయినప్పటికీ ఇంకా కాంట్రాక్ట్ కార్మికులకే జీతాలలో వెలుగు రాలేదని వారు అన్నారు. చాలీచాలని వేతనాలు చట్టబద్ధ సౌకర్యం లేక ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సంస్థల్లో కాంట్రాక్ట్ కార్మికుల బ్రతుకులు నిరంతరం కొట్టుమిట్టాలాడుతూనే ఉన్నాయని అన్నారు. గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్ కార్యక్రమాలను కర్తవ్యాల కోసం నేడు ఇల్లందు పట్టణంలో జరగనున్న రాష్ట్ర రెండవ మహాసభకు కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో కట్ల ప్రసాదు, కాసిం, రవి, సురేష్, శ్రీహరి నాగరాజు జయరాజు తదితరులు పాల్గొన్నారు

## గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా

**-జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి**
**-ఘన నివాళులర్పించిన మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్తా**



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: సత్యం, అహింస మార్గాలే ఆయుధంగా దేశానికి స్వాతంత్రం సాధించిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ వార్డులో మహాత్మ గాంధీ గారి విగ్రహానికి కాలనీవాసులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ అహింసా వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్నైనా చేదించవచ్చని నిరూపించి వలసవాదుల చెరనుండి అఖండ భారత వనికి విముక్తి కలిగించి ప్రపంచానికి నూతన పోరాట వరవడిని నేర్పిన మహోన్నత వ్యక్తి మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని వారి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బాలు ముదిరాజ్, విటల్ మాధవ్, కాలనీవాసులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ స్టూడెంట్స్ అవార్డ్స్



**-ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బెస్ట్ స్టూడెంట్స్ అవార్డ్స్**
**-అందజేసినచేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్**

చేగుంట//మనప్రజాప్రతినిధి: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బెస్ట్ స్టూడెంట్ అవార్డులు అందజేసిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సరియైన సమయానికి పాఠశాలకు రావడం, అటెండెన్స్ ఫుల్ ఉండడం,విద్యలో రాణించడం, క్రమశిక్షణతో ఉండడం,ఆటలు పోటీల్లో రాణించడం ఇవి బెస్ట్ స్టూడెంట్ కు ఉండవలసిన లక్షణాలు వీటిని పరిగణలోకి తీసుకొని టెన్త్ క్లాస్ విద్యార్థులను ఇద్దరినీ హై స్కూల్ ఉపాధ్యాయుల బృందం సెలెక్ట్ చేయడం జరిగింది విద్యార్థులు , పి ఇందు శ్రీ, వై రేవతి, సెలెక్ట్ అయ్యారు వీరికి నేడు పాఠశాల ఆవరణలో బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం రఘుపతి, ఉపాధ్యాయులు,రాజేశ్వర్, , సురేందర్, లక్ష్మణ్, వెంకటేష్, మనోహర్, సరస్వతి, శ్రీ వాణి, ఉమ, ఉమాదేవి, రాధా, రమ, ఉమామహేశ్వరి, రమాదేవి, శృతి, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మేనేజర్ కు వినతి



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి : మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ లను సక్రమంగా అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధం ఆధ్వర్యంలో సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో




మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా నాయకులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే 60000 మంది మున్సిపల్ కార్మికులు 17 కార్పొరేషన్లు 129 మున్సిపాలిటీలలో పనిచేస్తున్నారని వేతనాలకు సంబంధించి 2021 పిఆర్సి నివేదిక జీవో 60 ప్రకారం వేతనాలు అందుతున్నాయి కానీ ఈ మూడు సంవత్సరాలలో ధరలు పెరుగుతున్నా కార్మికుల జీతాలు మాత్రం పెరగటం లేదని దీనితో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, అలాగే ఒకే రకమైన పనికి ఎక్కువ తక్కువ జీతాలు ఇస్తున్నారని, 2016 లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ఈ తీర్పు ప్రకారం పర్మినెంట్ కార్మికులకు ఇస్తున్న మాదిరిగా జీతాలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనాలు అమలు చేసి వారిని ఆదుకొని మున్సిపల్ వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని వారు అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ లో ఏడున్నర లక్షల వరకు బెనిఫిట్ కు అర్హులు అలాగే 10 సంవత్సరాలు పిఎఫ్ సభ్యులైన వ్యక్తికి 58 సంవత్సరాలు తర్వాత పెన్షన్ మరియు పిఎఫ్ సభ్యులు మరణిస్తే భార్య భర్త మరియు 25 సంవత్సరాలు వచ్చేవరకు ఇద్దరు పిల్లలకు పెన్షన్ అందుతాయి కానీ పిఎఫ్ సక్రమంగా చెల్లించకపోవడం వలన పిఎఫ్ సభ్యులకు నష్టం జరుగుతుందని కనుక పిఎఫ్ ప్రతినెల సక్రమంగా చెల్లించేటట్లు కేవైసీ పెండింగ్ ఉంటే సరిచేసి కార్మికులకు న్యాయం చేయాలని వారు కోరారు. వేతనాలు చెల్లింపు చట్టం ప్రకారం ప్రతినెల 10వ తేదీ లోపు వేతనాలు చెల్లించి ఆలస్యంగా వేతనాలు ఇవ్వటం చట్ట వ్యతిరేకమని చట్టం ప్రకారం 10 రేట్లు నష్టపరిహారం కార్మికులకు ఇవ్వాల్సి వస్తుందని కనుక ప్రతి నెల 10వ తేది లోపు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.అలాగే మున్సిపల్ కార్మికులకు అపరిశుభ్రమైన పనులలో మునిగి తేలుతున్నారు కార్మికులకు రక్షణ పరికరాలు సబ్బులు నూనెలు ప్రతినెల సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు .ఈ కార్యక్రమంలో పూచి రవి, టి పుల్లారావు, కాంతమ్మ ,నాగమ్మ, అర్జున్ రావు, సాంబ ,రమేష్ తదితరులుజ్,ఎస్= పాల్గొన్నారు.

## రోడ్లు పలు అభివృద్ధి సమస్యలపై




మన ప్రజా ప్రతినిధి//మేడ్చల్:-బొల్లారం మిలటరీ ఏరియాలో రోడ్లు పలు అభివృద్ధి సమస్యలపై -కంటోన్మెంట్ బోర్డ్ అధ్యక్షుడిని కలిసిన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మిలిటరీ ఏరియాలో రోడ్డు డివైడర్ సంబంధిత సమస్యలు కంటోన్మెంట్ బోర్డ్ సమస్యలు మరియు అభివృద్ధి పనులపై కంటోన్మెంట్ బోర్డ్ అధ్యక్షుడు బ్రిగేడియర్ ఎన్ వి నంజుందేశ్వర గారితో బొల్లారం లోని కార్యాలయం లో సమావేశం అవ్వడం జరిగింది.ఈ సమావేశం లో మన కంటోన్మెంట్ సర్వీస్ ఛార్జుల విషయం పైన ,మౌలిక సదుపాయాల మీద అదేవిధంగా కొన్ని రోడ్డు విస్తరణ పనుల గురించి మరియు డిఫెన్స్ లాండ్స్ బదలు ప్రక్రియ లో రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన 300 కోట్లకి సంబంధించి వాటి పనుల గురించి, అదేవిధంగా కొన్ని టెంపుల్స్ లో ఎంట్రీ ఇవ్వకపోవడం పైన ఆ గుడి కి సంబంధించిన విషయాలు పూర్తిస్థాయిలో మాట్లాడడం జరిగింది. అలాగే ఎలవెటెడ్ కారిడార్ లో బాగంగా మెట్రో పొడిగింపు (జూబ్లీ బస్టాండ్ నుండి శామీర్ పేట్ వరకు) అలాగే (సికింద్రాబాద్ ప్యారడైజ్ నుండి మేడ్చల్ వరకు) జరిగే పనుల పైన చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్ ,కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షురాలు నర్మదా మల్లికార్జున ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బిక్క వాగుపూర్తి నిర్మాణంఎప్పుడు




మన ప్రజాప్రతినిధి/మానకొండూర్:-బిక్క వాగు బ్రిడ్జి పూర్తి నిర్మాణం చేయాలి -ఏబీవీపీ నాయకుడు అక్కెం నాగరాజు బిక్క వాగు బ్రిడ్జి నిర్మాణం పై ఏబీవీపీ నాయకుడు అక్కెమ్ నాగరాజు మాట్లాడుతూ 2016-2017 సంవత్సరం లో దాదాపు గా 3 కోట్ల రూపాయకు పైగా అంచనాతో మొదలు పెట్టిన బిక్క వాగు పూర్తి నిర్మాణం కాలేదు అన్నారు. ఏబీవీపీ ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం అనేక సార్లు నిరసనలు తెలుపాము. బ్రిడ్జి నిర్మాణం 90%అయ్యేలా పోరాటాలు చేసింది ఏబీవీపీ అన్నారు.గత ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి నిర్మాణం జరిగేలా చేశాము అన్నారు.కానీ నేటికీ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడం తో మండల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. జిల్లెల్ల కి వెళ్లే ప్రధాన రహదారి అన్నారు.రోడ్డు కి పక్కల కి రక్షణ కవచం లేకపోవడం తో అందులో పడి ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోయే అవకాశం ఉంది అన్నారు. 2024 ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం లో ఇచ్చిన హామీ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మర్చిపోయారు అన్నారు. బ్రిడ్జి నిర్మాణం 20 రోజుల్లో పూర్తి చేయకుంటే ఎమ్మెల్యే ను ఎక్కడికి అక్కడే అడ్డుకుంటాము అని హెచ్చరించారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక
శుక్రవారం,జనవరి 31 2025


## ఘనంగా సన్మానించిన కాలనీవాసులు



మనప్రజాప్రతినిధి//జవహర్ నగర్: -మాజీ కార్పొరేటర్ శారదా మనోదర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన కాలనీవాసులు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ కార్పొరేటర్ పదవీ విరమణ చేసిన మాజీ కార్పొరేటర్ సంగారెడ్డి శారద మనోధర్ సంతోష్ నగర్ కార్యాలయంలో కాలనీవాసులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శారద మనోధర్ రెడ్డి మాట్లాడుతూ 9వ వార్డులో ఎన్నడూ జరిగినటువంటి అభివృద్ధి పనులను సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజ్, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా నీటి వసతులను కల్పించామని అన్నారు. డివిజన్ ప్రజల సహకారంతో ఐదు సంవత్సరాల పదవి కాలంలో అభివృద్ధికై కృషి చేశామని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొంతగాని కోటేష్ గౌడ్, దయాకర్ చారి, పయ్యావుల సతీష్, డివిజన్ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## కుల దుహంకరణ సమాజానికి కీడు



చేగుంట//మనప్రజాప్రతినిధి: -కుల దుహంకరణ సమాజానికి కీడు -రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని పోలంపల్లి గ్రామంలో, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్,ఎస్సీ హాస్టల్ వార్డెన్ రమేష్ ఆధ్వర్యంలో, సివిల్ రైట్స్ కార్యక్రమం పోలంపల్లి ఎస్సీ కాలనీలో నిర్వహించారు,వారు మాట్లాడుతూ, ఎస్సీ కులస్తులను ఎవరైనా కులం పేరుతో దూషించిన, గుడిలో రాకుండా అడ్డుపడిన, వారి పైన, ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేస్ కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు, గ్రామంలో ఎవరైనా కులాంతర వివాహం చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం తరుపున 50 వేల రూపాయలు నగదు ఇవ్వడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమం లో చేగుంట ఎస్సీ హాస్టల్ వార్డెన్ కొత్తపల్లి రమేష్, పొలంపల్లి గ్రామ సెక్రెటరీ స్రవంతి, చేగుంట హెడ్ కానిస్టేబుల్, జి సత్తయ్య, వివిధ శాఖల మండల్ అధికారులు, గ్రామస్తులు కొండి మల్లేశం, టప్ప భాను, డిస్ రాజు, యాదగిరి, కిషన్ రమేష్, దుర్గయ్య, బాల్ నర్సింలు, కిషన్ పద్మయ్య, నాగరాజు, టి కిష్టయ్య వై శివ, బాలకృష్ణ, సురేష్, ప్రశాంత్, చందు, ఎస్ స్వామి, మహిళలు,, తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా గాంధీ వర్ధంతి




సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి: దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన సమరయోధులను స్మరించుకునే రోజు జనవరి 30 . జాతిపిత బాపూజీ మరణించిన ఈ దినాన్ని దేశవ్యాప్తంగా గాంధీ వర్ధంతిగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమం గురువారం విశ్వశాంతి విద్యాలయంలో నిర్వహించారు.1948 జనవరి 30న భారత జాతిపిత మహాత్మా గాంధీని మతోన్మాది నాదూరం గాడ్సే కాల్చి చంపారు . అప్పటి నుంచి ఈ దినాన్ని దేశవ్యాప్తంగా అమరవీరుల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. గాంధీ, నెహ్రూ , భగత్ సింగ్, అల్లూరి, నేతాజీ, లక్ష్మీబాయి, రుద్రమదేవి తదితర సమరయోధుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. వారికి నివాళులు అర్పించారు. సహాయ నిరాకరణ , సత్యాగ్రహం అనే ఆయుధాలతో బ్రిటిష్ వారిని గడగడలాడించి దేశ స్వాతంత్ర్యానికి కృషిచేసిన మహాత్ముని సేవలను మననం చేసుకున్నారు. "విద్యను అందరికీ పంచితేనే అది మరింత మెరుగుపడుతుంది""మంచి పుస్తకాలు మన చెంతన ఉంటే మంచి మిత్రుడు లేని లోటు తీర్చినట్లే","నీవు చూడాలనుకుంటున్న మార్పు నీతోనే ప్రారంభం అవ్వాలి","శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుంది",అని గాంధీజీ ప్రవచించిన బోధనలను విద్యార్థులకు వివరించారు.జాతిపితకు అత్యంత ఇష్టమైన భక్తి గేయం"రఘుపతి రాఘవ రాజారాం- పతిత పావన సీతారాం" ఆలపించడం ద్వారా ఆయనకు ఘన నివాళి అర్పించారు.యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళి
## వాసవి వనిత క్వీన్స్ క్లబ్ హనుమకొండ




మనప్రజాప్రతినిధి//వరంగల్ : వరంగల్ పట్టణం రామన్న పేట లో గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లో క్లబ్ ప్రెసిడెంట్ వందనపు బిందు గాంధీ విగ్రహం కి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం క్లబ్ ప్రెసిడెంట్ బిందు మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వతంత్ర ఉద్యమంలో తన సేవలను, అహింస సిద్ధాంతాన్ని, సత్య గ్రహాన్ని,క్విట్ ఇండియా ఉద్యమాన్ని గురించి ప్రస్తావిస్తూ గాంధీ సిద్ధాంతాలను కొనియాడారు. గాంధీ ఆశయంగా తీసుకొని శాంతి సమానత్వం గ్రామ స్వరాజ్యం గురించి బిందు వివరించడం జరిగింది. మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నేటి యువత నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో క్లబ్ సభ్యులు అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతగా చిత్తశుద్ధితో పూర్తి చేశాను

**-జవహర్ నగర్ మాజీ కార్పొరేటర్స్ అందరికీ**
**-నా హృదయపూర్వక కృతజ్ఞతలు**
**-మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా**



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్:జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలందరికీ మాజీ కార్పొరేటర్స్ కి నా హృదయపూర్వక నమస్కారాలు జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ గా అభివృద్ధి కొరకు చేపట్టిన పనిని ఎంతో బాధ్యతగా చిత్తశుద్ధితో పూర్తి చేశాను నా డిప్యూటీ మేయర్ పదవి ఐదు సంవత్సరాలు పూర్తయినది.పదవులు ఎవరికి శాశ్వతం కాదు.ప్రజలతో మనకు పేరు మాత్రమే శాశ్వతంగా ఉంటుంది.మనం చేసే పని పదిమందికి మంచి చేసేలా ఉండాలి గతంలో 2014 లో నేను ఉప సర్పంచ్ గా జవహర్ నగర్ ప్రజలకు సేవ చేశాను కరోనా కష్ట కాలంలో ఆపదలో ఉన్న ప్రజలకు నా వంతు సహాయ సహకారాలు అందించాను.నేను ఎప్పటికీ మీ సేవకుడిగా మీ తోనే ఉంటాను నన్ను ఆదరిస్తున్న జవహర్ నగర్ ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు

## ఇంటర్మీడియట్ హాల్ టికెట్లు విద్యార్థుల ఫోన్లకే



మనప్రజాప్రతినిధి//హైదరాబాద్ బ్యూరో:ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫోన్లకే హాల్ టికెట్లు రానున్నాయి. గతంలో కేవలం కాలేజీలకే హాల్ టికెట్లను బోర్డు పంపించేది. ఆ తర్వాత వెబ్సైట్లో పెట్టి డౌన్లోడ్ చేసుకోవాలనే వారు. ఇప్పుడు విద్యార్థులు ఇచ్చిన ఫోన్ నంబర్కు నేరుగా హాల్ టికెట్ లింకును ఇంటర్ బోర్డు పంపించనుంది. ఆ లింక్లో డౌన్లోడ్ చేసుకొని ప్రింట్ తీసుకోవాలని ఓ అధికారి తెలిపారు. ఏవైన సందేహాలుంటే కాలేజీ సిబ్బందిని అడిగి తెలుసుకోవాలన్నారు. డౌన్లోడ్ చేసుకునేందుకు సమస్యలు తలెత్తితే కళాశాలకు వచ్చి సమస్య తెలియజేయాలన్నారు.ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఇంటర్నల్ పరీక్షలు జరుగుతున్నందున ఇప్పటికే హాల్ టికెట్లను విద్యార్థులకు పంపించారు.సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్స్ ఉన్నాయి. వారి కూడా త్వరలోనే పంపిస్తామని పేర్కొన్నారు.రాష్ట్రంలో సుమారు 9.50 లక్షల మంది విద్యార్థులు మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభమయ్యే వార్షిక పరీక్షలకు హాజరుకానున్నారు.

## హిమాచల్ ప్రదేశ్ సీఎంతో, తెలంగాణ ఉప సీఎం బట్టి విక్రమార్క భేటీ!



మనప్రజాప్రతినిధి//హైదరాబాద్ బ్యూరో:హిమాచల్ ప్రదేశ్లో తెలంగాణ ప్రభుత్వం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు చేపట్టబోతుంది.హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం బూట్ బిల్ట్ ఓన్ ఆపరేట్ ట్రాన్స్ఫర్, విధానంలో 22 హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు చేపట్టబోతుంది.ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం 100 మెగావాట్లకు పైగా కెపాసిటీ గల ప్రాజెక్టులు చేపడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గురువారం ఢిల్లీలో హిమాచల్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖుతో భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. 400 మెగావాట్ల సెలి, 120 మెగావాట్ల మియర్ ప్రాజెక్టు లపై ఆసక్తి చూపుతోందని..వీటిని చేపట్టేందుకు ఎంవోయూ సిద్ధం చేయాలని కోరారు.దానిని పరిశీలించి వీలైనంత త్వరగా ఒప్పందం చేసుకునేలా తాను చర్యలు చేపడుతానని భట్టి హామీ ఇచ్చారు.

## తిరుమలలో ఫిబ్రవరి 4 నుండి రథసప్తమి వేడుకలు



మనప్రజాప్రతినిధి //హైదరాబాద్ బ్యూరో:రథసప్తమి వేడుకలకు తిరుమల ముస్తాబవుతుంది.ఫిబ్రవరి 4న రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది.ఒక్క రోజు బ్రహ్మోత్సవంగా పేర్కొనే రథసప్తమి పర్వ దినం రోజున స్వామివారు సప్త వాహనాలపై మాఢ వీధుల్లో విహరిస్తూ భక్తు లకు దర్శనమివ్వనున్నారు.ఉదయం ఐదున్నర గంట లకు సూర్యప్రభ వాహన సేవతో రథసప్తమి వేడుకలు ప్రారంభమవుతాయి.9 గంటలకు చిన్నశేష వాహనంపై మాఢవీధుల్లో విహరిస్తూ స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.11 గంటలకు గరుడ వాహన సేవ, ఒంటిగంటకు హనుమంత వాహన సేవ నిర్వహిస్తారు.మధ్యాహ్నం 2 గంటలకు పుష్కరిణిలో చక్రస్నాన కార్యక్రమం,సాయంత్రం 4 గంటలకు కల్పవృక్ష వాహన సేవ, 6 గంటలకు సర్వభూపాల వాహన సేవ,రాత్రి 8 గంటలకు చంద్రప్రభ వాహన సేవతో రథసప్తమి వేడుకలు ముగియనున్నాయి..రథసప్తమి వేడుకలకు 2 లక్షల మంది భక్తులు ప్రత్యేక్షంగా స్వామివారి వాహన సేవలను వీక్షించే అవకాశం ఉండటంతో అందుకు అనుగుణంగా టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది.ఈ సందర్భంగా.. రథసప్త మి వేడుకల ఏర్పాట్లపై అధికారులతో ఈఓ శ్యామలరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. రథసప్తమి వేడుకలను ప్రత్యేక్షంగా విక్షించేందుకు 2 లక్షల భక్తులు విచ్చేస్తారని అంచనా వేశారు. ఫిబ్రవరి 4వ తేదీ రథసప్తమి సందర్భంగా సిఫార్సు లేఖలు స్వీకరణ, ప్రత్యేక దర్శనాలు రద్దు చేశారు.అలాగే.. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు తిరుపతిలో సర్వదర్శనం టోకెన్లు జారీ కూడా నిలిపివేశారు.మరోవైపు.. గ్యాలరీలో వేచివున్న భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాద సౌకర్యం కల్పిస్తామని టీటీడీ పేర్కొంది.

## కుంభ సంప్రోక్షణను ఘనంగా నిర్వహించాలి



మనప్రజాప్రతినిధి//యాదాద్రి భువనగిరి :మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని దేవాదాయశాఖ కమిషనర్ ఎన్.శ్రీధర్ అన్నారు.గురువారం నాడు ఆయన యాదాద్రి ఆలయాన్ని ఈ నెల 19 నుండి 23 వరకు నిర్వహించబడుతున్న మహాకుంభ సంప్రోక్షణ ఉత్సవములు ఏర్పాట్ల నిమిత్తం జిల్లా అధికారులు, దేవస్థాన ప్రధానఅర్చకులు, ఆలయ అధికారులతో దేవస్థాన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి చేపట్టవలసిన ఏర్పాట్లు మరియు భక్తుల సదుపాయాలకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు.అదేవిధంగా దివ్యవిమాన స్వర్ణగోపుర పూజా కార్యక్రమలను వైభవంగా నిర్వహించడానికి పలు సూచనలు చేసారు.అలాగే దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పుణ్య నదుల నుండి పవిత్ర పుణ్య జలం సేకరించి మహాకుంభ సంప్రోక్షణ నిర్వహించనున్న తరుణంలో దేవస్థాన అర్చక, వేదపండితులను పవిత్ర నదీ జలాల సేకరణకు పంపే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యం.హన్మంత రావు,దేవస్థాన అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి,అదనపు కలెక్టర్ వీరారెడ్డి,అదనపు డిప్యూటీ కమీషనర్ లక్ష్మీకాంతరావు,భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి,ఎసిపి సైదులు,రమేశ్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఫోటో రైటప్ : జిల్లా అధికారులతో మాట్లాడుతున్న దేవాదాయశాఖ కమిషనర్

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మన ప్రజాప్రతినిధి,యాదాద్రి భువనగిరి:ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదివి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.గురువారం నాడు యాదగిరిగుట్ట మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అదేవిధంగా సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. పాఠశాలలో ఉన్న మౌళిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలని అలాగే ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఉత్తమ ఫలితాలు వచ్చేలా సాధన చేయించే దిశగా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. కిచెన్ షెడ్ లేకపోవడంతో, ఏఈ కి ఫోన్ చేసి కిచెన్ షెడ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు షీభా, జ్యోతి శంకరయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.ఫోటో రైటప్ : విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్



# ఎమ్మెల్యే కి వినతి పత్రం



-అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం

మనప్రజాప్రతినిధి//చెన్నూర్:చెన్నూరు మండలంలోని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని, తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని, విధంగా మంచిర్యాల జిల్లాలో ఐసిడిఎస్ జిల్లా అధికారులు ప్రతిరోజు అంగన్వాడీ టీచర్లను నాలుగు ఫోటోలు పెట్టమని, ఒత్తడి తీస్తుకోస్తున్నారని, ఫోటోలు పెట్టకపోతే ఉద్యోగం నుంచి టర్మినెంట్ చేస్తామని, ఐసిడిఎస్ జిల్లా అధికారులు భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని, గత ప్రభుత్వం సెల్ఫోన్ ఇచ్చి ఏడు సంవత్సరాలు గడిచింది. ప్రస్తుతం ఆ సెల్ ఫోను పనిచేయడం లేదు. అదేవిధంగా ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన అంగన్వాడీ టీచర్లకు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోడంకి చందు సిఐటియు జిల్లా నాయకులు, శారద, ప్రవీణ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల శక్తిని సమాజానికి చాటి చెప్పాలి



మనప్రజాప్రతినిధి//చెన్నూర్: -ఎమ్మార్పీఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ బుర్రి సతీష్ మాదిగఫిబ్రవరి 3న చెన్నూరు పట్టణ కేంద్రంలో నిర్వహించబోయే మినీ వెయ్యి గొంతులు, వంద డప్పులు అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ బుర్రి సతీష్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం రోజున చెన్నూరు పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య ఆధ్వర్యంలో బహుజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంచార్జ్ కల్వల శరత్ మాదిగ, జిల్లా బీఆర్ఎస్ నాయకుడు కలగూర రాజ్ కుమార్ తో కలిసి ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రి పదవి కోసం, తన స్వలాభాల కోసం మాల సోదరులను అడ్డు పెట్టుకొని ఎస్సీ వర్గీకరణను అడుగడుగునా అడ్డుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్న చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ ను రాజకీయంగా బొందపెట్టాలనే ముఖ్య ఉద్దేశ్యంతోనే చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 3న చెన్నూరుకు వస్తున్నారని, వివేక్ వెంకటస్వామి కుటుంబ పాలనలో చెన్నూరుకు ఒరిగిందేమి లేదని, కాంగ్రెస్ మాల నాయకులతో చేతులు కలిపి ఎస్సీ వర్గీకరణను ఆపే కుట్రలు చేస్తున్న ఎమ్మెల్యే గడ్డం వివేక్ బండరాన్ని బయట పెట్టి ఫిబ్రవరి 3న రాష్ట్రానికి, ఫిబ్రవరి 7న దేశానికి మాదిగల శక్తిని చాటి చెప్పేలా ప్రతీ మాదిగ బిడ్డ ఇట్టి సభలకు వచ్చి సభలను విజయవంతం చేయాలని బుర్రి సతీష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మంత్రి మల్లేష్ మాదిగ, చెన్నూరు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్ మాదిగ, రాసపాక మల్లేష్ మాదిగ, మంతెన మల్లేష్ మాదిగ, శంకర్ వర్మ, గాలిపెల్లి సత్యనారాయణ మాదిగ, మద్దికాల సత్తి మాదిగ, ఎలుకటూరి రవీందర్ మాదిగ, మంద రవి మాదిగ, తగరం శ్రీనివాస్ మాదిగ, రామగిరి రాము మాదిగ, మెట్టూరి ప్రశాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదవాలి




**-ప్రతి విద్యార్థి మనసుపెట్టి చదవాలి, చదువుల్లో జీవించాలి**
**-మెదక్ జిల్లా విద్యాధికారి డి. రాధా కిషన్**

మనప్రజాప్రతినిధి//ఆందోల్:విద్యార్థులు ప్రతి దానిని మనసుపెట్టి చదవాలని చదువులో జీవించాలని మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి డి రాధా కిషన్ అన్నారు. గురువారం మండలంలోని ముస్లాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ పదవ తరగతి అన్ని పాఠశాలల విద్యార్థులకు మోటివేషన్ తరగతులను ఏర్పాటు చేయగా మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి డి రాధా కిషన్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 21వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు జరగబోతున్నాయని, జరగబోయే పరీక్షలకు ప్రతి విద్యార్థి సన్నార్థం కావాలని అన్నారు. టైం టేబుల్ ఏర్పాటు చేసుకొని ఇష్టంతో చదవాలని ఉదయము సాయంత్రము పాఠశాలల్లో నిర్వహించే ప్రత్యేక తరగతులను ఉపయోగించుకొని మంచి మార్కులు సాధించి పాఠశాలలకు జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ప్రత్యేక తరగతులలో సార్లు చూస్తున్నారని విద్యార్థులు పుస్తకంలో ముఖం పెట్టి చదవకుండా చదివినట్లు నటిస్తారని అనుకోకుండా ప్రతి విద్యార్థి చదువులో జీవించాలన్నారు .ఏ సబ్జెక్టు తీసుకున్న అన్ని చేయగలుగుతా అన్ని సాధించగలుగుతానని పరీక్షల్లో కష్టపడి పట్టుదలతో చదవా లన్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులలో విద్యార్థులు అన్ని అర్థం చేసుకుని చదవాలని ఏమైనా డౌట్లు ఉంటే వెంటనే ఉపాధ్యాయులను మళ్లీమళ్లీ అడిగి తెలుసుకోవాలన్నారు. మార్చి 21 నుండి పరీక్షలు నిర్వహించబోతున్నారని పదవ తరగతి ఉత్తీర్ణులైన తర్వాత విద్యార్థులకు మునుముందు అవే టర్నింగ్ పాయింట్ అవుతాయన్నారు. విద్యార్థులు కష్టపడే



తత్వాన్ని లక్ష్యాన్ని సాధించాలన్నారు. విద్య తోనే ప్రతి విద్యార్థికి బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యతోనే సమాజంలో ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని విద్యార్థులు క్రమశిక్షణతో పాటు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని ఉన్నత చదువులపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుల సూచనలు విద్యార్థులు అనుసరిస్తే జీవితంలో విజయాలు వర్తిస్తాయి అన్నారు. మోటివేటర్ చేతిరాత నిపుణులు అజాజ్ అహ్మద్ విద్యార్థులకు అందమైన చేతిరాతను తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలలో రాయడం నేర్పించారు. మంచిరాత ఉంటే మంచి మార్కులు మంచి గుర్తింపు వస్తుందని పాటలతో, పద్యాలతో విద్యార్థులకు సూచించారు. పోలీస్ కళాబృందం విద్యార్థులకు పాటలు మ్యాజిక్ షో లతో విద్యార్థుల్లో మంచి అలవాట్లు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ, కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మణ్, అల్లాదుర్గం ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి, ముస్లాపూర్ హెచ్ఎంలు రమేష్,జనార్ధన్ ,సంజీవయ్య, ,సత్యనారాయణ, వీరప్ప ,గురు చరణం, మౌలానా కృష్ణ ,శ్రీకాంత్ ,సంతోష్, రాజారత్నం, దేవానంద్, పాఠశాలల ఉపాధ్యాయులు రుక్మిణి, క్రాంతి కుమారి, అరుణ, రాధిక, స్వప్న, యాదయ్య, శంషొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# విజబుల్ పోలీసింగ్ తో నేరాల నియంత్రణ....



మనప్రజాప్రతినిధి//ఖమ్మంజిల్లా :పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం నిఘా వ్యవస్థను మరింత పటిష్టంలిచోరి కేసుల్లో నిందుతుల కట్టడికి....చోరి సొత్తు రికవరీకి ప్రత్యేక బృందాలులి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి, పోక్సో, పెండింగ్ కేసుల్లో విచారణ వేగవంతం.సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు..నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేరాల నియంత్రణకు విజబుల్ పోలీసింగ్, నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గురువారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమిషనర్ సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరగాలంటే కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నేరం జరిగిన ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని అన్నారు. దొంగతనాల నియంత్రణ,చోరి సోత్తు రికవరీ, పాత నేరస్తుల కదలికలపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో, పట్టణాల్లో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేస్తూ..రాత్రి గస్తీ పెంచాలన్నారు. అదేవిధంగా బస్టాండ్లలో, ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలు విజబుల్ పోలీసింగ్ అమలులో చేయాలని సూచించారు. దర్యాప్తు పూర్తయిన కేసులలో చార్జ్షీట్లు ఏవిధమైన ఆలస్యం లేకుండా ఫైల్ చేసి, కోర్టు నందు విచారణ ప్రారంభం అయ్యే విధంగా ఏసీపీ లు చర్యలు తీసుకోవాలన్నారు. అలవాటుగా నేరాలు చేసే నేరస్తులపై హిస్టరీ షీట్లను తెరచి పక్క సరిహద్దు జిల్లాల పోలీస్‌స్టేషన్ల అధికారులతో నిరంతరం సమాచారాన్ని పంచుకుంటూ వారి కదలికలపై నిఘా ఉంచి వారి ద్వారా



భవిష్యత్‌లో ఎటువంటి నేరాలు జరగకుండా నివారించాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ఉపయోగం, మత్తు పదార్థాల వలన కలిగే అనార్థాల,ఆర్థిక పరమైన మోసాలపై అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాలు వేగాన్ని నియంత్రించడానికి రోడ్డుపై బారిగెట్స్ ,కోన్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు ,వాహనాల తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన అర్జీలపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలన్నారు.పెండింగ్ అట్రాసిటీ కేసులు, మహిళలకు సంబంధించిన కేసులు, గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసులపై తదితర అంశాల పై సమీక్ష నిర్వహించి కేసులు సత్వర పరిష్కారం, సక్రమ విచారణ కోసం సంబంధిత దర్యాప్తు అధికారులకు సూచించారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ అ?డ్మిన్ నరేష్ కుమార్,అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాద్ రావు, ట్రైనీ ఐపిఎస్ అధికారి రుత్విక్ సాయి, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్, రవి, శ్రీనివాసులు, సర్వర్, రవిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అండర్ 15 రగ్బీ సెలెక్షన్స్ లో 16 మంది కిడాకారులు ఎంపిక



మనప్రజాప్రతినిధి//చేగుంట:మెదక్ జిల్లా చేగుంటలోని ఇండోర్ మల్టీప్లెక్స్ స్టేడియం గ్రౌండ్ లో జరిగిన జిల్లా స్థాయి అండర్ 15 సెమీ కాంటాక్ట్ రగ్బీ సెలక్షన్స్ కి జిల్లా నలుమూలల నుండి 120 పైబడి క్రీడాకారులు, పాల్గొనగా అందులో నుంచి అత్యుత్తమ ప్రతిభ చూపిన 16 మంది క్రీడాకారునిలు, 16 మంది క్రీడాకారులను సెలెక్ట్ చేయడం జరిగిందని జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరణం గణేష్ రవికుమార్, మల్లీశ్వరి తెలిపారు.ఎంపికయిన బాలుర విభాగంలో నరేష్ జడ్ .పి.హెచ్ యస్ చేగుంట,అభిచరన్ మెదక్,అఖిల్ రామాయంపేట,మనోహర్ మెదక్,నరేందర్ రామాయంపేట,ధీరజ్ నిజాంపేట్,విట్టు చేగుంట,చైతన్య చేగుంట,రవి,చరణ్ చేగుంట,శివ నిజాంపేట్,హర్షవర్ధన్ రామాయంపేట,బాలు మెదక్, స్టాండ్ బై గా చంద్ర రామాయంపేట,మధుకర్ నిజాంపేట్ కాగా,బాలికల విభాగంలో చేగుంటకు చెందిన లాస్య,గాయత్రి,దేవి,మౌనిక,దివ్య,పవిత్ర,అక్షయ మెదక్ చెందిన సారిభా,సాహితీ,నందిని నిజాంపేట కు చెందిన అరుణ,సంజన ప్రియ ఎంపికవగా,స్టాండ్ బై గా నిహారిక,వర్ష శ్రీ,సాత్విక,మధుప్రియ ఎంపికయ్యారని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర రిఫరీలు నవీన్,మహేష్,మోహన్,పి. డీ లు ప్రవీణ్,స్తుతి గీత,సరిత,దిలీప్,చంటి,కొచ్లు సంతోష్,ప్రభాకర్ పాల్గొన్నారు,ఎంపికైన వీరు ఫిబ్రవరి 1,2,3 తేదీలలో మంచిర్యాల జిల్లా కేంద్రం లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు.ఎంపికైన వీరి పట్ల వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు,పి. ఈ. టీ లు హర్షం వ్యక్తం చేశారు

# స్వాతంత్ర్య సమర యోధులకు ఘన నివాళి



మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల: -మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించరు జాతిపిత, స్వాతంత్ర్య సమర యోధుడు మహాత్మ గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. మహాత్మ గాంధీజీ వర్ధంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం స్వాతంత్ర్య సమర యోధులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆయా శాఖల ఉన్నతాధికారులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, నివాళి అర్పించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం వారు పోరాడిన తీరు, సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సత్తుపల్లి లో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి:స్వాతంత్ర్య ఉద్యమ నాయకుడు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి మసీదు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోట్రూ.రామారావు,వినుకొండ. రమేష్,తిమ్మిడి.రాంబాబు,మల్లూరు.మోహన్,రాచర్ల.చందు,మోహన్ రావు, శోభన్, షద్రక్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# మీ కోసం కార్యక్రమంలో భాగంగా సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన



మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల :జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని నెహ్రూ నగర్ లో మీకోసం కార్యక్రమానికి హాజరైన ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు, మహిళా చట్టాలు, షీ టీమ్, నూతన చట్టాలపై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించిన పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ. ఈ సందర్భంగా సి.ఐ గారు మాట్లాడుతూ ... ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని సీసీ కెమెరాల వలన ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని ప్రజలను కోరారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు, లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



మనప్రజాప్రతినిధి//మేడ్చల: -మాజీ మేయర్ మేకల కావ్య, అధ్యక్షులు కొండల ముదిరాజ్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా 16వ వార్డు సిఆర్పిఎఫ్ అరుంధతి నగర్ లో మహాత్మా గాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ మేయర్ మేకల కావ్య జవహర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండలు ముదిరాజ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆలూరి రాజశేఖర ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు 6 గ్యారంటీలు అమలు చేయకపోవడం పట్ల మహాత్మా గాంధీ గారి విగ్రహానికి వినతి పత్రం అందజేస్తూ నిరసన వ్యక్తం చేశారు 6 గ్యారంటీలు గోవిందా, రేవంత్ రెడ్డి గోవిందా, కాంగ్రెస్ పార్టీ గోవిందా, మహిళలకు 2500 రూపాయలు గోవిందా, రైతు భరోసా గోవిందా, అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ తొలి మేయర్ కావ్య అధ్యక్షులు కొండల ముదిరాజ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఆరు గ్యారెంటీ ల పేరిట ప్రజలకు హామీలు ఇచ్చిన విధంగా అమలు చేయాలని లేని పక్షాన బిఆర్ఎస్ శ్రేణులు అందరూ ఏకమై నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతామని 6 గ్యారంటీలు ప్రజలకు అందేవరకు ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేతలుగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ తొలి మేయర్ మేకల కావ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు రెడ్డిశెట్టి మహేష్ గుప్తా, బండ కింది ప్రసాద్, బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ హమీద్ పాష, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# డ్రిప్ లక్ష్యాన్ని తొందరలోనే పూర్తి



మనప్రజాప్రతినిధి//జహీరాబాద్ మండలం:జిల్లాకు మంజూరైన డ్రిప్ లక్ష్యాన్ని తొందరలోనే పూర్తి చేస్తామని జిల్లా హార్టికల్చర్, సేరికల్చర్ అధికారి సోమేశ్వర్ రావు పేర్కొన్నారు.జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలోని రైతులకు మంజూరైన డ్రిప్ పరికరాలు, డ్రిప్ పైప్ లను, బిగించుకున్న విషయమై పరిశీలించేందుకు అయన క్షేత్ర స్థాయి పర్యటన చేశారు. అయన వెంట జహీరాబాద్ హార్టికల్చర్ అధికారి పండరి, వివిధ డ్రిప్ ఇరిగేషన్ సంస్థ ల సిబ్బంది విజయ్, మాణయ్య, సతీష్, మోహన్ ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా హార్టికల్చర్ అధికారి సోమేశ్వర్ రావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2,400 హెక్టార్ల విస్తీర్ణం లో డ్రిప్ మంజూరాయిందని, ఇప్పటి వరకు 1300 హెక్టార్ల మేర డ్రిప్ సిస్టం ను రైతులు బిగించుకున్నారని, మరో 1100హెక్టార్లలో 750 హెక్టార్ల మేర డ్రిప్ ప్రగతి లో ఉందని తెలిపారు. తమ శాఖ మంజూరు చేసిన డ్రిప్ సిస్టం ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, చెరుకు అల్లం తో పాటు ఆయిల్ పామ్ పండించే రైతులకు సైతం డ్రిప్ ను మంజూరు చేశామని, ఇవి బిగించుకున్నవారి పొలాలను పరిశీలించేందుకు క్షేత్ర స్థాయి లో పర్యటిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న డ్రిప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# సత్యం శాంతి అహింస సిద్ధాంతాలే అస్త్రాలు




మన ప్రజాప్రతినిధి/మానకొండూర్: -మహాత్మా గాంధీ అడుగుజాడలలో కార్యకర్తలు నడవాలి -ఇల్లంతకుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డిమండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 77వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్యం శాంతి అహింస సిద్ధాంతాలే అస్త్రాలుగా చేసుకొని దేశానికి స్వాతంత్రం సాధించిన గొప్ప మహనీయుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ. మహాత్మా గాంధీ అడుగుజాడలో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, డైరెక్టర్లు రాజేశం, సురేందర్ రెడ్డి, రజినీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముజాఫర్, విజయ్, టౌన్ అధ్యక్షులు మామిడి నరేష్, జమాల్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి వినతి పత్రం



మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్రా,రాష్ట్ర మాజీ మంత్రివర్యులు హరీష్ రావు పిలుపుమేరకు కొండపాక మండల దుద్దెడ గ్రామ బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు చిలుముల రామ్మోహన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించినఅనంతరం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు బిఆరెస్ నాయకులు. ఈ సందర్భంగా నూనె కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, హామీలు ఇచ్చి100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి నేటికీ 400 రోజులు గడిచిన ఇంతవరకు హామీల అమలు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు.దొంగ హామీలతో ఎన్నికల్లో గెలిచినప్పటి నుండి రేపు మాపు అంటూ కాలం దాటవేసి పబ్బం గడుపుకుంటున్నారూ తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు కచ్చితంగా ప్రజలకు అందించాలని లేనిపక్షంలో రైతులకు, ప్రజలకు మద్దతుగా వెన్నంటి ఉండి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దించేదాకా ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు.పొంతన లేని మాటలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని హామీల అమలుకై అడిగితే పట్టించుకునే నాయకుడు కాంగ్రెస్ పార్టీలో ఎవరు లేరన్నారు, అందుకే మహాత్మా గాంధీకి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి లు బాలాజీ, దోమల ఎల్లం, పిఎసిఎస్ డైరెక్టర్ మిద్దె షంబయ్య, నాయకులు గోనె శ్రీనివాస్, మిద్దె చంద్రమౌళి, పబ్బోజు భాస్కర తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి



మనప్రజాప్రతినిధి// కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియంలో వాహనదారులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ సూచనలతో సబ్ డివిజన్ పోలీసులు వాహనదారులకు,విద్యార్థినీ,విద్యార్థులకు ముఖ్యంగా ఆటోడ్రైవర్లకు జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా భారీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది పాల్గొన్నారు.ఎస్పీతో పాటు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ శేషాంజనేయ స్వామి,జిల్లా రవాణాధికారి వెంకట రమణలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముందుగా విద్యార్థులతో కలిసి అక్కడ రోడ్డు భద్రతా నియమాలను సూచిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు.నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ద్వారా దేశంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు.వాహనదారులందరూ హెల్మెట్,సీట్ బెల్ట్ లు ధరించి వాహనాలను నడపాలని కోరారు.ర్యాష్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం,ఓవర్ లోడ్,రాంగ్ రూట్లో ప్రయాణించడం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 500 కు పైగా ఆటో డ్రైవర్లు తమ వాహనాలతో సహా హాజరయ్యారు.వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ సోదరులు కూడా ఖాకీ యూనిఫామ్ ధరించి ఈ కార్యక్రమానికి హాజరవడంతో ప్రకాశం స్టేడియం ప్రాంగణమంతా ఖాకీమయమైందని అన్నారు.ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగించే ప్రతి ఒక్కరూ కూడా ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు.పోలీస్ శాఖతో పాటు ప్రజలతో నిరంతరం ప్రత్యక్షంగా సంబంధం కలిగి ఉండేది ఆటో డ్రైవర్లు మాత్రమే అని అన్నారు.పోలీసు వారు సూచించిన నియమాలను పాటించి ఆటో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మరియు అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి బాధ్యత గల పౌరులుగా కూడా మెలగాలని కోరారు.అనంతరం జిల్లా వ్యాప్తంగా ఎనిమిది వేల ఆటోలకు సంబంధించి పోలీస్ శాఖ తరపున తయారుచేసిన స్టిక్కర్లను ఎస్పీ ఆవిష్కరించారు.ఆటో డ్రైవర్ల అందరూ కూడా తమ సమాచారంతో కూడిన స్టిక్కర్లను కచ్చితంగా అమర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం మరియు జిల్లా పౌరసంబంధాల శాఖ కళాకారుల చేత ట్రాఫిక్ అవగాహనపై పాటల రూపంలో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ట్రాఫిక్ ఎస్ఐలు నరేష్,మదార్ మరియు పట్టణ సీఐలు కరుణాకర్,రమేష్,శివ ప్రసాద్ మరియు జూలూరుపాడు సీఐ ఇంద్రశేనారెడ్డి లను శాలువాలతో ఎస్పీ సత్కరించారు.

# సత్యనారాయణ రెడ్డి కి ఘనంగా సన్మానం



మన ప్రజాప్రతినిధి//సిద్దిపేట: -ప్రిన్సిపల్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సత్యనారాయణ రెడ్డి కి ఘనంగా సన్మానం ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ సిద్దిపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనటువంటి శ్రీ సత్యనారాయణ రెడ్డి గారిని అధ్యాపక , అధ్యాపకేతర బృందం ఘనంగా సన్మానించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ప్రభుత్వ కళాశాలను బలోపేతం చేయడానికి నా వంతు కృషి చేస్తానని ప్రభుత్వ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో టిజిఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కనక చంద్రం గారు మరియు జిజేఎల్ఏ జిల్లా అధ్యక్షులు సుధాకర్ రెడ్డి గారు టీజీఎల్ఏ రాష్ట్ర అధికార ప్రతినిధి నంటా శ్రీనివాస్ రెడ్డి గారు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి నగేష్ గారు అధ్యాపకులు గంగాధర్, సత్యనారాయణ , రాజశేఖర్ వెంకటరమణ, చక్రవర్తి , శ్రీనివాస్ నవనీత, రాజ్యలక్ష్మి శహన కౌసర్ ,కుర్షీదా , జ్యోతి ,ప్రసాద్, విజయభాస్కర్ , అశోక్ ,కొమురయ్య, విట్టల్, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో చిరుత మృతి



చేగుంట//మనప్రజాప్రతినిది:44వ జాతీయ రహదారి పై ఘటన రోడ్డు ప్రమాదంలో చిరుత మృతి చెందిన ఘటన గురువారం నాడు రాత్రి నార్సింగి మండల పరిధిలోని వల్లూరు వద్ద44వ జాతీయ రహదారి పై చోటు చేసుకుంది. ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం జాతీయ రహదారి పైనుండి రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో చిరుత పులికి తీవ్ర గాయాలవ్వగా గాయాలతో తిరిగి అడవిలోకి చిరుత వెళుతుండగా మరొక గుర్త తెలియని వాహనం ఢీకొనడం అక్కడికక్కడే మృతి చెందిందని అటవీశాఖ అధికారులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి పులి మృత దేహాన్ని అటవీ శాఖ అధికారుల డీఎఫ్ఓ జ్యోతి, రేంజ్ ఆఫీసర్ విద్యాసాగర్ లకు అప్పజెప్పినట్లు తెలిపారు,

